5 JUL 2021 ANDHRA JYOTHI

ENADU 5 JUL 2021

**యానాం:** యానాంలో అల్లూరి సీతారామరాజు జయంతిని సమాచారశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి ప్రాంతీయ పరిపాలనాధికారి అమన్‌శర్మ, ఎస్పీ శివశంకర్ వెల్లాట్, కోస్టల్ ఇన్‌స్పెక్టర్ గూటం శివగణేష్, రాము తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, సంఘ సంస్కర్త స్వామివివేకానంద వర్ధంతి సందర్భంగా ఫెర్రీ రోడ్డులోని వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యానాం క్షత్రియ పరిషత్, క్షత్రియ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈసందర్భంగా స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో రాముదాజు, వేగేశ్న భాస్కరరాజు, వెంకట కృష్ణంరాజు, వర్మ, ముదునూరి సహదేవరాజు, దాట్ల దేవదానంరాజు, సుబ్బరాజు, జేఆర్‌కే సతీష్‌రాజు, యూత్‌ఫోర్స్ అధ్యక్షుడు గాదిరాజు నరేష్‌పాల్గొన్నారు.

యానాంలో పరిపాలనాధికారి అమన్‌శర్మ, ఎస్పీ రాజశంకర్, ఇతర అధికారులు అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

SAKSHI 5 JUL 2021

## ఘనంగా వివేకానంద, పింగళి వర్ధంతి

**యానాం:** ప్రముఖ తత్వవేత్త, హిందూ యోగి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా స్థానిక ఫెర్రీరోడ్డులోని ఆయన విగ్రహానికి ఆర్ఏఓ అమన్‌శర్మ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాజీవ్ రివర్‌బీచ్ రహదారిలోని ఆయన విగ్రహానికి సైతం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**యానాం:** స్థానిక ఫెర్రీ రహదారిలోని అల్లూరి విగ్రహానికి ఆర్ఏఓ అమన్‌శర్మ నివాళులర్పించారు. సీఐ గూటం శివగణేష్, ప్రముఖ కవి దాట్ల దేవదానం రాజు తదితరులు పాల్గొన్నారు.

5 JUL 2021 PRAJA SAKTHI



**పోలీస్ అధికారులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నిర్వాహకులు**

## నర్సరీల సందర్శన

**కడియం:** యానాం పోలీస్ అధికారులు డీజీపీ వి.రాజశేఖర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.శివగణేష్ ఆదివారం కడియం సత్యదేవా, పల్ల వెంకన్న నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత నర్సరీలు సహజసిద్ధంగా, ఆహ్లాదకర వాతావరణంలో ప్రకతి అందాలను ప్రతిబింబించేలా ఉన్నాయన్నారు. ముందుగా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యూలి గోపాలం నర్సరీని సందర్శించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.